# ద్వితీయోపదేశ కాండము 18వ అధ్యాయము

## యాజకులు పొందవలసిన అర్పణలు

1 యాజకులైన లేవీయులకు, అనగా లేవీగోత్రీయుల  కందరికి ఇశ్రాయేలీయులతో పాలైనను స్వాస్థ్యమైనను ఉండదు,  వారు
యెహోవా హోమద్రవ్యములను తిందురు; అది వారి హక్కు .  2  వారి సహోదరులతో వారికి స్వాస్థ్యము కలుగదు. యెహోవా వారితో
చెప్పినట్లు  ఆయనే వారికి స్వాస్థ్యము. జనులవలన, అనగా ఎద్దుగాని గొఱ్ఱెగాని మేకగాని బలిగా అర్పించువారి  వలన  3 యాజకులు
పొందవలసిన దేదనగా, కుడిజబ్బను  రెండు దవడలను పొట్టను యాజకుని కియ్యవలెను. 4 నీ ధాన్యములోను నీ ద్రాక్షారసములోను నీ
నూనెలోను ప్రథమ ఫలములను  నీ గొఱ్ఱెల మొదటి బొచ్చును  అతని  కియ్యవలెను.   5 నిత్యము యెహోవా నామమున   నిలిచి సేవ
చేయుటకు నీ గోత్రములన్నిటిలోను అతనిని అతని సంతతివారిని నీ దేవుడైన యెహోవా ఏర్పరచుకొనియున్నాడు.   6 ఒక లేవీయుడు
ఇశ్రాయేలీయుల దేశమున తాను విదేశిగా నివసించిన   నీ గ్రామములో ఒకదానినుండి  యెహోవా ఏర్పరచుకొను స్థలమునకు మిక్కిలి
మక్కువతో  వచ్చినప్పుడు   7 అక్కడ యెహోవా సన్నిధిని నిలుచు లేవీయులైన   తన గోత్రపువారు చేయునట్లు అతడు   తన దేవుడైన
యెహోవా నామమున సేవచేయవలెను.  8 అమ్మబడిన తన పిత్రార్జితము వలన తనకు వచ్చినది   గాక  అతడు  ఇతరులవలె వంతు
అనుభవింపవలెను.      9 నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశమున నీవు ప్రవేశించిన తరువాత ఆ జనముల హేయకృత్యములన
నీవు చేయనేర్చుకొనకూడదు. 10 తన కుమారునైనను  తన  కుమార్తెనైనను అగ్నిగుండము దాటించు వానినైనను, శకునము చెప్పు సోదె
గానినైనను, మేఘశకునములనుగాని సర్పశకునములనుగాని చెప్పువానినైనను, చిల్లంగివానినైనను,   మాంత్రికునినైనను, ఇంద్రజాలకుని
నైనను 11  కర్ణపిశాచి నడుగువానినైనను, దయ్యముల యొద్ద విచారణ చేయువానినైనను మీ మధ్య ఉండనియ్యకూడదు. 12  వీటిని
చేయు ప్రతివాడును యెహోవాకు హేయుడు. ఆ హేయములైన వాటినిబట్టి నీ దేవుడైన యెహోవా నీ యెదుటనుండి ఆ జనములను వెళ్ల
గొట్టుచున్నాడు. 13  నీవు నీ దేవుడైన  యెహోవాయొద్ద యదార్థపరుడవై యుండవలెను.

**Deuteronomy 18 :** ***A provision respecting Levites.*** 18:1 The priests the Levites, *and* all the tribe of
Levi, shall have no part nor inheritance with Israel: they shall eat the offerings of the LORD made by fire, and his inheritance.
18:2 Therefore shall they have no inheritance among their brethren: the LORD *is* their inheritance, as he hath said unto them.
18:3 And this shall be the priest's due from the people, from them that offer a sacrifice, whether *it be* ox or sheep; and they shall
give unto the priest the shoulder, and the two cheeks, and the maw. 18:4 The firstfruit *also* of thy corn, of thy wine, and of thine
oil, and the first of the fleece of thy sheep, shalt thou give him. 18:5 For the LORD thy God hath chosen him out of all thy tribes,
to stand to minister in the name of the LORD, him and his sons for ever. 18:6 And if a Levite come from any of thy gates out of
all Israel, where he sojourned, and come with all the desire of his mind unto the place which the LORD shall choose; 18:7 Then
he shall minister in the name of the LORD his God, as all his brethren the Levites *do,* which stand there before the LORD. 18:8
They shall have like portions to eat, beside that which cometh of the sale of his patrimony. 18:9 When thou art come into the land
which the LORD thy God giveth thee, thou shalt not learn to do after the abominations of those nations. 18:10 There shall not be
found among you *any one* that maketh his son or his daughter to pass through the fire, or that useth divination, *or* an observer of
times, or an enchanter, or a witch, 18:11 Or a charmer, or a consulter with familiar spirits, or a wizard, or a necromancer. 18:12
For all that do these things *are* an abomination unto the LORD: and because of these abominations the LORD thy God doth drive
them out from before thee. 18:13 Thou shalt be perfect with the LORD thy God.

## ప్రవక్త

14 నీవు  స్వాధీనపరచుకొనబోవు జనములు మేఘశకునములను చెప్పువారి మాటను సోదెగాండ్ర మాటను విందురు. నీ
దేవుడైన యెహోవా నిన్ను ఆలాగున చేయనియ్యడు. 15 హోరేబులో ఆ సమాజదినమున నీవు   – నేను చావకయుండునట్లు  మళ్లి నా
దేవుడైన యెహోవా స్వరము  నాకు వినబడకఉండును గాక,   16 ఈ గొప్ప అగ్ని నాకు ఇకను   కనబడకుండునుగాక అని చెప్పితివి.
ఆ సమయమున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ
దేవుడైన యెహోవా నీ మధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీ కొరకు పుట్టించును, ఆయన మాట నీవు వినవలెను. 17మరియు
యెహోవా నాతో ఇట్లనెను. వారు చెప్పిన మాట మంచిది; 18 వారి సహోదరులలో నుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను;
అతని నోట నా మాటల నుంచుదును; నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును. 19 అతడు  నా నామమున
చెప్పు నా మాటలను విననివానిని దానిగూర్చి విచారణ చేసెదను. 20 అంతేకాదు, ఏ ప్రవక్తయు  అహంకారము పూని, నేను చెప్పుమని
తన కాజ్ఞాపించని మాటను నా నామమున చెప్పునో, యితర దేవతల నామమున చెప్పునో ఆ ప్రవక్తయును చావవలెను. 21 మరియు
– ఏదొకమాట యెహోవా చెప్పినదికాదని మేమెట్లు తెలిసికొనగలమని మీరనుకొనిన యెడల,  22 ప్రవక్త  యెహోవా నామమున చెప్పి

నప్పుడు ఆ మాట జరుగనపోయిన యెడలను ఎన్నడును నెరవేరకపోయిన యెడలను అది యెహోవా చెప్పిన మాట కాదు, ఆ ప్రవక్త అహంకారముచేతనే దాని చెప్పెను గనుక దానికి భయపడవద్దు.

***Christ the great Prophet.*** 18:14 For these nations, which thou shalt possess, hearkened unto observers of times, and unto diviners: but as for thee, the LORD thy God hath not suffered thee so *to do.* 18:15 The LORD thy God will raise up unto thee a Prophet from the midst of thee, of thy brethren, like unto me; unto him ye shall hearken; 18:16 According to all that thou desiredst of the LORD thy God in Horeb in the day of the assembly, saying, Let me not hear again the voice of the LORD my God, neither let me see this great fire any more, that I die not. 18:17 And the LORD said unto me, They have well *spoken that* which they have spoken. 18:18 I will raise them up a Prophet from among their brethren, like unto thee, and will put my words in his mouth; and he shall speak unto them all that I shall command him. 18:19 And it shall come to pass, *that* whosoever will not hearken unto my words which he shall speak in my name, I will require *it* of him. 18:20 But the prophet, which shall presume to speak a word in my name, which I have not commanded him to speak, or that shall speak in the name of other gods, even that prophet shall die. 18:21 And if thou say in thine heart, How shall we know the word which the LORD hath not spoken? 18:22 When a prophet speaketh in the name of the LORD, if the thing follow not, nor come to pass, that *is* the thing which the LORD hath not spoken, *but* the prophet hath spoken it presumptuously: thou shalt not be afraid of him.